బాలిక అదృశ్యం

జవహర్‌నగర్, జనవరి 24: బాలిక అదృశ్యమైంది. ఈ ఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం కథనం ప్రకారం... జీవనోపాధికోసం పార్శిగుట్ట నుంచి జవహర్‌నగర్‌కు వలస వచ్చిన రుద్రవేణుగోపాల్ భార్య, ముగ్గురు కూతుర్లతో కలిసి నివాసం ఉంటున్నాడు. వేణుగోపాల్ పెద్ద కుమార్తె రుద్ర మనుశ్రీ (15) 9వ తరగతి చదువుతుంది. ఈ నెల 24 మనుశ్రీ ఇంటి నుంచి బయటకు వెళ్లి మళ్లీ తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మనుశ్రీ(ఫైల్)

పుట్‌పాత్‌పై యథావిధిగా వ్యాపారాలు

నేరేడ్‌మెట్, జనవరి 24: నేరేడ్‌మెట్ డివిజన్ డిఫెన్స్‌కాలనీలో పుట్‌పాత్‌పై చిరు వ్యాపారుల నిర్మాణాలను తిరిగి యథావిధిగా ఏర్పాటు చేసుకున్నారు. గత నెల 20న నేరేడ్‌మెట్ డివిజన్‌లోని డిఫెన్స్‌కాలనీ, జేజేనగర్ మార్గంలోని పుత్‌పాత్‌లపై ఏర్పాటు చేసిన వ్యాపార నిర్మాణాలను జీహెచ్ఎంసీ అధికారులు తొలగించిన విషయం విదితమే. దీంతో వారు ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ మీనాకు వ్యాపారులు ధన్యవాదాలు తెలిపారు.

వయోవృద్ధులకు అండగా ఉంటాం

■ ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఉప్పల్, జనవరి 24: వయోవృద్ధులకు అండగా ఉంటూ, వారి అభ్యున్నతికి తన వంతు తోడ్పాటు అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిలుకానగర్ డివిజన్‌లోని ఈస్ట్‌కల్యాణపురి వార్డు కార్యాలయంలో వయోవృద్ధుల భవనాన్ని కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్‌తో కలిసి ఎమ్మెల్యే బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని తెలిపారు. వయోవృద్ధుల హక్కులను కాపాడుతూ, వారి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా సమాజ శ్రేయస్సుకు కృషిచేస్తున్న వయోవృద్ధుల సేవలు అభినందనీయన్నారు. భవనంలో వారికి తగిన వసతులు, క్రీడల సామగ్రిని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలోనే ఆధునిక వసతులతో కూడిన భవన నిర్మాణం కోసం శ్రమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు డా.ఎస్.చెన్నయ్య, రాజశేఖర్, శ్యాంప్రసాద్, కాలనీ అధ్యక్షులు సతీష్, రత్నకుమార్‌రెడ్డి, నేతలు ప్రవీణ్ ముదిరాజ్, నర్సింగ్‌రావు, జగన్, కొండల్‌రెడ్డి, నరేశ్, మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్, శేఖర్, మహేందర్, బాలేందర్, షఫీ, హనీఫ్, సత్యవతి, షాహనాజ్, ఉమా, శారద పాల్గొన్నారు.

వయోవృద్ధులతో కలిసి క్యారమ్ ఆడుతున్న ఎమ్మెల్యే బండారి, కార్పొరేటర్ బన్నాల

సీసీ కెమెరాల పాత్ర కీలకం

కాప్రా: శాంతి భద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.

కాప్రా డివిజన్ శ్రీరామ్‌నగర్‌కాలనీలో కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు చంద్రమౌళి, పెంటారెడ్డి, సంజీవరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు లక్ష్మీనారాయణ, నవీన్‌గౌడ్, సతీష్‌రెడ్డి, గిల్బర్ట్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ హాల్ ప్రారంభం

మల్లాపూర్ డివిజన్ అశోక్‌నగర్‌లో కమ్యూనిటీహాల్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సామాజిక భవనాలను కాలనీవాసులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

మంత్రి ఉత్తమ్‌కు ఎమ్మెల్యే బండారి వినతి

రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సచివాలయంలో బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని నీటి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని, నిధులు మంజూరులో జాప్యంలేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సాయిజెన్ శేఖర్, ప్రవీణ్ ముదిరాజ్, నాగేశ్వర్‌రావు, మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు. – ఉప్పల్, జనవరి 24

జాతీయ స్థాయి ఖోఖో పోటీలకు ఎంపిక

జాతీయ స్థాయి అండర్-14 ఖోఖో పోటీలకు తూంకుంట మున్సిపాలిటీలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 7వ తరగతి విద్యార్థి జి.సాయి ఎంపికయ్యాడు. బుధవారం కౌన్సిలర్ రాజ్‌కుమార్‌యాదవ్ విద్యార్థిని అభినందించారు. అదే విధంగా గణతంత్ర వేడుకల నిర్వహణ కోసం రూ. 5వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మేరీ, నాగశారద, అన్నపూర్ణ, వనజ, రజిని, తిరుమలేశ్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. – శామీర్‌పేట, జనవరి 24

బాలికల సంరక్షణ అందరి బాధ్యత

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 24: బాలికల సంరక్షణ అందరి బాధ్యత అని అడిషనల్ కలెక్టర్ విజయేంద్ర రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా సంక్షేమ శాఖ అధికారి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేటీ బచావో..బేటీ పడావో కార్యక్రమాన్ని జిల్లాలో మరింత ముందుకు తీసుకెళ్లాలన్నారు. బాలికలకు ఉండే హక్కులు, విద్య, ఆరోగ్యం, పోషకాహారం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తూ బాలిక సంరక్షణకు పాటుపడాలన్నారు. అనంతరం బాలికలు బతకనిద్దాం.. చదవనిద్దాం... అని అడిషనల్ కలెక్టర్ అధికారులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ కమిటీ చైర్‌పర్సన్ రాజారెడ్డి, కమిటీ సభ్యులు, జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి, విద్యా, జిల్లా గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. వివిధ పాఠశాలలు, చిన్నారుల సంరక్షణ సంస్థల్లో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశాంసా పత్రాలను అందజేశారు.

బాలికల సంరక్షణపై ప్రతిజ్ఞ చేస్తున్న అడిషనల్ కలెక్టరేట్ విజయేంద్ర రెడ్డి, అధికారులు, విద్యార్థినులు

ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

ప్రజల సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తున్నదని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ జితేంద్రనాథ్ అన్నారు. బుధవారం అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ రెడ్డి, రాజసింహారెడ్డి, నాగేశ్వరరావు, సూర్యకిరణ్, కొండల్‌రెడ్డి, మల్లికార్జున్, బల్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. – మల్కాజిగిరి, జనవరి 24

ఉత్తమ డ్రైవర్లకు డీఎం సన్మానం

ఉత్తమ డ్రైవర్లను ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కవిత బుధవారం సన్మానించారు. 'డ్రైవర్స్‌డే' సందర్భంగా ఘట్‌కేసర్ బస్‌స్టాండ్‌లో నిర్వహించిన సమావేశంలో ఆర్.వెంకటేశ్వర్లు, పి.కృష్ణారెడ్డి, ఎస్.శేఖర్‌ను ఉత్తమ డ్రైవర్లుగా గుర్తించి గులాబీ పువ్వును అందించి సన్మానించారు. కార్యక్రమంలో సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ అశోక్, ఏఎం ఆనంద్‌రావు పాల్గొన్నారు. – ఘట్‌కేసర్, జనవరి 24

పెండింగ్ పనులు పూర్తి చేయాలి

హబ్సిగూడ డివిజన్‌లోని పలు కాలనీల్లో పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరుతూ బుధవారం కార్పొరేటర్ కక్కిరేణి చేతన హెచ్‌ఎండబ్ల్యూ జనరల్ మేనేజర్ రజనీకాంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. వాసవీనగర్ రాక్ కటింగ్, శ్రీనివాస్‌పురం జంక్షన్ వద్ద యూజీడీ, హబ్సిగూడ వీధి నంబర్ 1లో లీమోడలింగ్ యూజీడీ లైన్, రవీంద్రనగర్ లీకేజీ కొత్త లైన్ పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. – రామంతాపూర్, జనవరి 24

స్వయం సహాయక సంఘాలకు రుణాలు

కీసర, జనవరి 24: స్వయం సహాయక సంఘాల మహిళలు రుణాలను సద్వినియోగం చేసుకోవాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ జనరల్ మేనేజర్ మంజుశర్మ సూచించారు. కీసరలోని రైతు వేదిక భవనంలో బుధవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ చీర్యాల్ బ్రాంచ్ తరుపున 62మందికి, కీసర బ్రాంచ్ తరుపున 60 సంఘాలకు, ఘట్‌కేసర్, కొర్రముల బ్రాంచ్ తరుపున 180 సంఘాలకు మొత్తం రూ.15 కోట్ల రుణాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ పద్మజారాణి, డీజీఎం, రీజినల్ మేనేజర్ విజయసారథి, చీర్యాల్ బ్యాంక్ మేనేజర్ కిరణ్‌కుమార్, కీసర బ్యాంక్ మేనేజర్ వేణు, ఘట్‌కేసర్ బ్యాంక్ మేనేజర్ ఆకాంక్ష, కొర్రముల బ్యాంక్ మేనేజర్ అనురుధ్, డీపీఎం ప్రభాకర్, లత, ఏపీఎంలు సంతోష్, తపురియా, నాయక్, సీసీలు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులను పరిశీలిస్తున్న సీపీఐ బృందం

ఎంఎంటీఎస్ సేవలు అందుబాటులోకి తేవాలి

కాప్రా, జనవరి 24: ఎంఎంటీఎస్ రైలు సర్వీస్ సేవలు చర్లపల్లి, మౌలాలి స్టేషన్లు, వాటి పరిసర కాలనీల వారికి అందుబాటులోకి తేవాలని, ఎంఎంటీఎస్ రైల్వే లైన్‌ను చర్లపల్లి నుంచి యాదగిరి గుట్టవరకు పొడిగించాలని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.ఎస్.బోస్ డిమాండ్ చేశారు. సీపీఐ ఉప్పల్ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ పనులను సీపీఐ బృందం బుధవారం పరిశీలించింది. ఈ సందర్భంగా బోస్ మాట్లాడుతూ రైల్వే టర్మినల్ పనులు వేగంగా జరుగుతున్నప్పటికీ నాణ్యత పాటించాలని, చర్లపల్లి రైల్వే ప్రధాన రోడ్డు విస్తరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు దామోదర్‌రెడ్డి, ఎన్.శంకర్‌రావు, ధర్మేంద్ర, సత్యప్రసాద్ పాల్గొన్నారు.

ఈఎస్ఐ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

ఉప్పల్, జనవరి 24: నాచారంలోని ఈఎస్ఐలో తెలంగాణ ఈఎస్ఐ జేఏసీ చైర్మన్ డా.చీమనివాస్ అధ్యక్షతన బుధవారం ఈఎస్ఐ ఉద్యోగుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రో.కోదండరామ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోదండరామ్‌కు ఉద్యోగులు పలు సమస్యలను తెలియజేశారు. ఈఎస్ఐకి డైరెక్టర్‌ను నియమించాలని, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులపై చేస్తున్న కుట్రలను నిలిపివేయాలని, కాంట్రాక్టు ఉద్యోగులకు వేతనాల సమస్యలు పరిష్కరించి, క్రమబద్ధీకరించాలని కోరారు. అనంతరం కోదండరామ్ మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. అదే విధంగా సమస్యల పరిష్కారానికి తనవంతు తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వేణు, శీనయ్య, డా.వెంకటేష్‌బాబు, డా.నాగేందర్, డా.వెంకట్‌రెడ్డి, డా.రమేష్, నగేష్‌చారి, శ్రీకృష్ణ, ధన్‌రాం, విక్టోరియా, తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే పర్యటన

మేడ్చల్, జనవరి 24: మేడ్చల్ మండలంలో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి గురువారం పర్యటించనున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ తెలిపారు. శ్రీరంగవరంలో నూతన పంచాయతీ భవనానికి ప్రారంభోత్సవం చేస్తారని, లింగాపూర్ పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలను ప్రారంభిస్తారని, గ్రామంతో పాటు బర్మాజీగూడలో అంబేద్కర్ విగ్రహాలను ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమానికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో తరలివచ్చి, జయప్రదం చేయాలని కోరారు.

ఉత్తమ ఆర్టీసీ డ్రైవర్లకు సన్మానం

కుషాయిగూడ బస్‌డిపోలో డ్రైవర్స్‌డే సందర్భంగా డిపోమేనేజర్ చంద్రకాంత్,అసిస్టెంట్ మేనేజర్ ట్రాఫిక్, మెకానికల్ మేనేజర్, సూపర్‌వైజర్లు డ్రైవర్లకు పుష్పాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. కషాయిగూడ బస్ స్టాండ్‌లో సేఫ్ డ్రైవింగ్ పై ప్రయాణికుల సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎస్ఐ రమేశ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి బస్‌డిపోలో ఉత్తమ డ్రైవర్లను సన్మానించి పూలమాలతో సన్మానించారు. – కాప్రా, జనవరి 24

కాప్రా సర్కిల్ చర్లపల్లి డివిజన్ ఇంజినీరింగ్ విభాగం ఏఈగా అదనపు బాధ్యతలు స్వీకరించిన కీర్తి బుధవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

– కాప్రా, జనవరి 24

ఫోన్ నంబర్‌ను లింక్ చేసుకోవాలి

కీసర, జనవరి 24: విద్యుత్ వినియోగదారులు ఇంట్లోని కరెంట్ మీటర్ నంబర్‌కు మీఫోన్ నంబర్‌ను లింక్ చేసుకోవాలని బుధవారం ఏఈ మురళీకృష్ణ సూచించారు. నెలనెల బిల్లుతో పాటు విద్యుత్ సరఫరా నిలిపివేసే సమాచారం వస్తుందని తెలిపారు.

యాదగిర్‌పల్లి జీపీ ఆఫీసు నేడు ప్రారంభం

కీసర, జనవరి 24: కీసర మండలం యాదగిర్‌పల్లి పంచాయతీ నూతన కార్యాలయాన్ని గురువారం ఉదయం 11.30 గంటలకు స్థానిక ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో గ్యామా తెలిపారు. వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

శ్రీవారి హుండీ లెక్కింపు



నేరేడ్‌మెట్, జనవరి 24: ఆనంద్‌బాగ్ చౌరస్తాలోని శ్రీ లక్ష్మీవేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు బుధవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి మధుబాబు పర్యవేక్షణలో జరిగింది. హుండీ ద్వారా రూ. 4,36,905 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి ఏ.బి. రవీంద్రరెడ్డి వెల్లడించారు. హుండీ లెక్కింపులో ప్రధాన అర్చకుడు ముడుంబై వెంకట రమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

■ మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 24: అభివృద్ధే లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు పని చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సూచించారు. మండల పరిధి మాదారం, మర్రిపల్లిగూడ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన పంచాయతీ కార్యాలయాల భవనాలను బుధవారం జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి, ఎంపీపీ సుదర్శన్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని విభాగాల ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యాదగిరి, మంగమ్మ, ఉప సర్పంచ్‌లు నరేశ్, రవి కుమార్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి కొండల్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ధర్మారెడ్డి, నాయకులు భిక్షపతి గౌడ్, కుమార్, జనార్దన్‌రెడ్డి, కుమార్, రవి, పాల్గొన్నారు.

మర్రిపల్లిగూడలో నూతన జీపీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి, జడ్పీ చైర్మన్ శరత్ చంద్రారెడ్డి

రోడ్డు నిబంధనలు విధిగా పాటించాలి

మేడ్చల్, జనవరి 24 : రోడ్డు నిబంధనలు విధిగా పాటించాలని విశ్రాంత రవాణా శాఖ అధికారి విజయ్‌పాల్ రెడ్డి సూచించారు. రక్షణ రోడ్డు సేఫ్టీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై బుధవారం మేడ్చల్‌లోని స్ఫూర్తి జూనియర్ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. లైసెన్స్ పొందిన వారు మాత్రమే వాహనాలను నడపాలని, బైక్ నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కో ఆర్డినేటర్ డాక్టర్ నీలం సంపత్,కళాశాల యాజమాన్య కమిటీ సభ్యులు కమలాకర్ రెడ్డి, దేవరాజ్, గణేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న విశ్రాంత రవాణా శాఖ అధికారి విజయపాల్ రెడ్డి

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్కాజిగిరి, జనవరి 24: మల్కాజిగిరి సర్కిల్ బీఎస్ నగర్, శివపురి కాలనీ 11కేవీ విద్యుత్ ఫీడర్‌కు మరమ్మతుల కారణంగా గురువారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ పరిధిలోని విష్ణుపురి, విష్ణుపురి ఎక్స్‌టెన్షన్, రాజీవ్‌గాంధీనగర్, విమలాదేవినగర్, భ్రమరాంభిక నగర్, శివపురి కాలనీ, అష్టలక్ష్మీటెంపుల్, ఏడీఈ దవాఖాన పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ వెల్లడించారు.

నారపల్లి పరిధిలో..

ఘట్‌కేసర్: పోచారం మున్సిపాలిటీ నారపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ ఫీడర్‌లో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఏవీ కాలనీ, కుమ్మరి బావి, ఇన్‌స్పెసెస్ కాలనీ, ఐడీబీఎల్ కాలనీల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ తెలిపారు.

నాగారం మున్సిపాలిటీ పరిధిలో..

మేడ్చల్ కలెక్టరేట్: నాగారం మున్సిపాలిటీ 11కేవీ శిల్పానగర్, ఆర్‌జీకే అహ్మద్‌గూడ, భారతరత్న ఫీడర్ల పరిధిలో గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హరిదాస్‌పల్లి, ఆర్‌జీకే కాలనీ, అహ్మద్‌గూడ, గురుకుల్ స్కూల్, సింధువనం, ఈడెన్ గార్డెన్, ఆర్‌జీకే జంక్షన్, కేఎల్‌ఆర్ వాటర్ ప్లాంట్ వెనుక భాగం, వీఆర్ఆర్ హోమ్స్, పద్మాజ ఎన్‌క్లేవ్, సేయింవ ఆండ్రూస్ స్కూల్, శిల్పానగర్, వికాస్‌నగర్, లావణ్య ఎన్‌క్లేవ్, ప్రగతి ఎన్‌క్లేవ్, లోటస్ కాలనీ, సాయి శివనగర్, సత్యనారాయణ కాలనీ, సాయి వెంకటాద్రి కాలనీ, ఎస్‌సీ కాలనీ, బీబీసీ కాలనీ, సాయి సంజీవ నగర్, శ్రీనివాసనగర్, అన్నపూర్ణ ఎన్‌క్లేవ్, ప్రభాకర్ ఎన్‌క్లేవ్, ఓంసాయినగర్, మల్లికార్జుననగర్, అన్నమయ్య కాలనీ, బాలరాజ్ రెడ్డి కాలనీ, సిరిపురం కాలనీ, తిరుమల రాఘవేందర్‌నగర్, కేబుల్ కాలనీ, శివసాయి ఎన్‌క్లేవ్‌లకు విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ కామేశ్వర్‌రావు తెలిపారు. అలాగే ఈడెన్ గార్డెన్, ఆర్‌జీకే జంక్షన్, ఎన్‌జీఆర్ కాలనీ, వీఆర్ఆర్ ఫేజ్ 1, 2, ఇందిరమ్మ కాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వెల్లడించారు.

హబ్సిగూడ సెక్షన్ పరిధిలో..

ఉప్పల్: హబ్సిగూడ సెక్షన్ పరిధి 11 కేవీ ఐఎస్ఐ ఫీడర్‌లోని వివేకానందనగర్, జేఎస్ఎన్‌కాలనీ, జీజీకాలనీ, రవీంద్రనగర్‌కాలనీ రోడ్డు నం 6 నుంచి 27 వరకు ప్రాంతాల్లో ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు హబ్సిగూడ ఏఈ ఎన్.రాంరెడ్డి తెలిపారు. అదేవిధంగా 11 కేవీ స్నేహపురి ఫీడర్ పరిధిలోని స్నేహపురికాలనీ, వీఎస్‌టీకాలనీ, శ్రీనగర్‌కాలనీ, భవానీనగర్ స్ట్రీట్ నం 3 నుంచి 5 వరకు ప్రాంతాల్లో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. వీటితోపాటుగా 11 కేవీ ఎల్ఎన్‌నగర్ ఫీడర్‌లోని టీవీకాలనీ, గాంధీనగర్, చర్చికాలనీ, శ్రీరమణపురం, అరవిందనగర్, జనప్రియకాలనీ, నేతాజీనగర్, రాజేంద్రనగర్ ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ నిలిపివేస్తున్నట్లు ఉప్పల్ భగాయత్ ఏఈ బి.కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

11 కేవీ రాంరెడ్డినగర్ ఫీడర్‌లోని కేటీఆర్ కాలనీ, సాయికృష్ణకాలనీ, బాలకృష్ణనగర్, సాబేరకాలనీ, సత్యనగర్, వివేక్‌నగర్, రాంరెడ్డినగర్, కామాక్షిపురంకాలనీలో మధ్యాహ్నం 12.30 నుంచి 2.30 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. 11 కేవీ హైదరాబాద్ సెక్యురిటీస్ ఫీడర్స్‌లోని పారిశ్రామిక ప్రాంతం లో మధ్యాహ్నం 3.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

మౌలాలి సబ్ స్టేషన్ పరిధిలో..

కాప్రా: మౌలాలి సబ్‌స్టేషన్ 11కేవీ ఆర్టీసీ కాలనీ ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 10.30 నుంచి 12.30 గంటల వరకు ఆర్టీసీ కాలనీ, హనుమాన్‌నగర్, డాక్టర్ కృష్ణానగర్, శివానంద్‌నగర్, జడ్‌టీఎస్ తిరుమలనగర్, పోచమ్మ ఆలయం, పిల్లిగర్సింగరావునగర్ కాలనీల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ వెంకట్‌రెడ్డి తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I ADDL. DISTRICT JUDGE MEDCHAL-MALKAJGIRI DISTRICT COURT: AT: MALKAJGIRI
G.W.O.P. 4 OF 2024
BETWEEN:
1. Smt.M.Kusuma Kumari
2. M. Dev Yeshwanth
3. Marishetty Tushar
(Petitioner No 3 Rep. by Petitioner No 1 being his mother and natural Guardian) ...Petitioners
Vs
All Concerned ...Respondent
To,
All Concerned ...Defendant
WHEREAS the above named Petitioners filed the above petition under section 8(2) of Hindu Minority and wards Acts, 1956 against all concerned. The said Op is stand posted on 19-02-2024 for appearance of the persons interested.
Therefore, the persons interested are hereby directed to appear before the above said Court on the above said date at 10-30 AM in person or by Pleader duly instructed, positively, failing which the matter will be heard and determined ex-parte.
(BY ORDER OF THE COURT)
S/d **M/s. K.SHASHIDHAR** (TS/1963/2005)
Advocate,
Unit No G-3B, T-19 Towers, Rani Gunj,
Secunderabad-03, Cell. No. **98480 51273**
Email ID: Shashiattorney@yahoo.com.

TO WHOM SO EVER IT MAY CONCERN
The General public are hereby cautioned that my client **Sri. Palle Venkatesh S/o Sri Palle Ramaswamy,** R/o H.No: 1-73/1, Thimmapur, Yadadri District intends to purchase the plot bearing No.07, admeasuring 483 square yards or 403.78 square meters in Sy Nos. 8,9,10 & 11 of Sai Krupa Enclave, situated at Bogaram Village, Keesara Mandal, Medchal - Malkajgiri District from its original owner **Sri Dharma Ram choudhary @ Dharma Ram Ji Kagh, S/o Late Jassa Ram Ji,** aged about 49years, Occ: Business R/o H.No: 7-1-302/45/4/3/D, B.K Guda, Sanathnagar, Hyderabad, My client also paid advance amount to him. If anybody is having any claims in respect of the above said property, they may approach the undersigned along with all relevant papers within one week from this day, thereafter no claims will be entertained and my client will proceed further.
Sd/- **T. RADHAKISHAN RAO**
Advocate
Plot No.26, Road No.2,
Arunodaya Colony, Nagole,
Hyderabad - 500 068
Ph: 9866599013

PUBLIC NOTICE
General public are here by informed that my client, Sri Mudunuri Krishnam Raju S/o M. Pullam Raju, R/o Flat No-306. SS Residency. Syed Brig Road. Thadband., Secunderabad, entered into Agreement of sale with regard to Agricultural land admeasuring an extent of Ac.2-03 Gts., in Survey No.924 situated at Ravalkole Village. Medchal Mandal, Medchal Malkajgiri District, with 1) Sri Pedagolla Krishna, 2) Sri Peddagolla Srisailam, 3) Sri Pedagolla Santosh, all are sons of Late Pedagolla Mallaiah, and Peddagolla Pushpamma W/o Late Anjaneyulu. All R/o. H.No 3-53. Ravalkole Village. Medchal Mandal, Medchal - Malkajgiri District. My client paid considerable sale consideration to them. and since they failed to perform their obligation, a suit for specific performance is filed. vide O.S.No.56/2016 on the file of Hon'ble